AndhraJyothi రాజానగరం 24.07.2016




సమావేశంలో మాట్లాడుతున్న నన్నయ వీసీ ముత్యాలునాయుడు

# విద్యార్థులు స్నేహ భావంతో మెలగాలి

## నన్నయ ఫ్రెషర్స్ డే వేడుకల్లో వీసీ ముత్యాలు నాయుడు

**రాజానగరం:** సీనియర్ విద్యార్థులు జూనియర్స్ పట్ల స్నేహ భావంతో మెలగాలని ఆదికవి నన్నయ విశ్వ విద్యాలయం ఉప కులపతి ఆచార్య ముర్రు ముత్యాలు నాయుడు కోరారు. ఆదికవి నన్నయ విశ్వ విద్యాలయం ఫ్రెషర్స్ డే వేడుకలు శనివారం ఘనంగా జరిగాయి. వీసీ ముత్యాలు నాయుడు మాట్లాడుతూ సీనియర్లంటే భయం పోగొట్టేందుకే దీన్ని ఏర్పాటు చేశామన్నారు. మరో ముఖ్య అతిథి ఎలికో లిమిటెడ్ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ దాట్ల రమేష్ మాట్లాడుతూ ప్రస్తుత కాలంలో ఆటో మేషన్ ప్రాధాన్యం పెరిగిందని, ఎంతో నైపుణ్యాన్ని సాధిస్తే తప్ప ఉద్యోగాల్లో స్థిరపడటం సాధ్యం కాదన్నారు. దీనికోసం డొమైన్ నాలెడ్జ్‌ను విద్యార్థులు పెంచుకోవాలన్నారు. ఈ సందర్భంగా ఆంధ్ర సంస్కృతీ వైభవం పేరుతో తెలుగు సాహితీవేత్త చేగొండి వీరవెంకట సత్యనారాయణమూర్తి పద్యగాన లహరి ఆకట్టుకుంది. కార్యక్రమంలో కృష్ణదేవరాయ విశ్వ విద్యాలయ విశ్రాంత ఆచార్యులు మాల కొండయ్య, వర్శిటీ రిజిస్ట్రార్ కె.ఎస్.రమేష్, కోఆర్డినేటర్ డాక్టర్ ఎస్.ఉదయ భాస్కర్, స్టూడెంట్ అఫైర్స్ డీన్ డాక్టర్ పి.వెంకటేశ్వర రావు, ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్, ఎన్.ఎస్.ఎస్ కోఆర్డినేటర్ ఆచార్య పి.సురేష్‌వర్మ, డీన్ అకడమిక్ అఫైర్స్ ఆచార్య ఎస్.టేకి, సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ మట్టారెడ్డి, సీడీసీ డీన్ డాక్టర్ వై.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

Eenadu రాజానగరం 24.07.2016

# జూనియర్లకు మార్గదర్శకులుగా ఉండాలి

## సీనియర్ విద్యార్థులకు ఉపకులపతి సూచన




సమావేశంలో మాట్లాడుతున్న ఉపకులపతి

**వెలుగుబంద(రాజానగరం):** విద్యార్థులందరూ సోదరభావంతో మెలగాలని, సీనియర్లు జూనియర్లకు మార్గదర్శకులుగా ఉండి వారి అభివృద్ధికి సహకరించాలని నన్నయ విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య ముత్యాలనాయుడు అన్నారు. విశ్వవిద్యాలయంలో శనివారం వివిధ కోర్సులలో కొత్తగా చేరిన విద్యార్థులకు స్వాగతోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. సీనియర్ల నుంచి సబ్జెక్టుకు సంబంధించి విలువైన సలహాలు స్వీకరించడానికి భవిష్యత్తును తీర్చిదిద్దుకోవడానికి జూనియర్లు ఈ కార్యక్రమాన్ని ఉపయోగించుకోవాలన్నారు. రిజిస్ట్రార్ ఆచార్య కె.ఎస్.రమేష్ పదేళ్లలో విశ్వవిద్యాలయం సాధించిన ప్రగతిని వివరించారు. విశ్వవిద్యాలయ ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ పి.సురేష్, అకడమిక్ అఫైర్స్ డీన్ ఎస్.టేకి, సైన్స్ కళాశాల ప్రిన్సిపల్ మట్టా రెడ్డి, సీడీసీ డీన్ వై.శ్రీనివాస్ రావు, కార్యక్రమ సమన్వయకర్త ఎస్.ఉదయభాస్కర్, స్టూడెంట్ అఫైర్స్ డీన్ పి.వెంకటేశ్వరరావు తదితరులు మాట్లాడారు. ర్యాగింగ్ లేని విశ్వవిద్యాలయంగా తీర్చిదిద్దాలని కోరారు. సాహితీవేత్త చేగొండి వీరవెంకట సత్యనారాయణమూర్తి ఆంధ్ర సంస్కృతీ వైభవం పేరుతో వాఖ్యాన సహిత పద్యగానలహరి అందరినీ అలరించింది. సమావేశంలో కృష్ణదేవరాయ విశ్వవిద్యాలయ విశ్రాంత ఆచార్యుడు మాలకొండయ్య తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమంలో ఎలికో లిమిటెడ్ సంస్థ సీఎండీ దాట్ల రమేష్ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. పారిశ్రామిక అవసరాలకు అనుగుణంగా విద్యార్థులు తమ నైపుణ్యాన్ని పెంచుకోవాలన్నారు.

THE HANS INDIA 24.07.2016

# Students advised against ragging

OUR BUREAU




*Vice-Chancellor of Nannaya University Prof M Mutyala Naidu speaking at the sensitisation programme on anti-ragging on the university campus near Rajamahendravaram on Saturday*

**Rajamahendravaram:** Confederation of Indian Industry's Southern Region Chairman and Elico's Managing Director Datla Ramesh has said domain knowledge and domain expertise is required for students as industry is expecting these things from them. Speaking at Nannaya University freshers day programme and sensitisation on anti-ragging programme on the University campus here on Saturday, he said that skill needs domain knowledge. He asked the students to be unique and get different orientation to compete with others. He reminded that by 2020, there would be deficit of 3.5 crore jobs outside India and those having domain knowledge and orientation would get the jobs abroad.

Ramesh felt that the orientation in the field of Research and Development is less in India and that is the reason that most of the top industries are being sold to others. He added that industries like pharmaceutical, automobile and bio-tech industries are running successfully with reverse engineering technology and also with R & D driven technology. The CII Chairman suggested to know the changes that are taking place rapidly in the IT and hardware industries. He advised faculty to visit industries to get practical knowledge along with students.

Prof Malakondaiah of Sri Krishna Devaraya University Instrumentation Department said that though the university is small, it can create wonders in very short time and students should get knowledge to take up research work in foreign universities from this university.

Vice-Chancellor of Nannaya University Prof M Mutyala Naidu asked the students to uphold the dignity of the university by strictly adhering to the rules by not indulging in ragging or any other such activity. He asked both seniors and juniors to respect one another.

University Registrar KS Ramesh, professors S Teki, Matta Reddy, Y Srinivasa Rao and Suresh Varma spoke on the occasion and welcomed the freshers.

సాక్షి
తూర్పుగోదావరి
24.07.2016

# విజ్ఞానం తరగని ఆస్తి

- సీనియర్లు, జూనియర్ల మధ్య స్నేహపూరిత వాతావరణం ఉండాలి
- 'నన్నయ' ఫ్రెషర్స్ డే వేడుకల్లో వీసీ ముత్యాలునాయుడు




సమావేశంలో మాట్లాడుతున్న వీసీ ముత్యాలునాయుడు

రాజరాజనరేంద్రనగర్ (రాజానగరం) :

పంచుకుంటే ఆస్తులు తరిగిపోవచ్చు కానీ, విజ్ఞానాన్ని పంచుకుంటే ఇంకా పెరుగుతుందని, అది తరగని ఆస్తి అని ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య ఎం.ముత్యాలునాయుడు అన్నారు. వర్సిటీలో శనివారం నిర్వహించిన ఫ్రెషర్స్ డేలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. జూనియర్లు, సీనియర్ల మధ్య స్నేహపూరిత వాతావరణం ఉండాలే తప్ప ఆధిపత్య పోరు ఉండరాదన్నారు. జూనియర్లకు సీనియర్లు ఆదర్శంగా నిలవాలే తప్ప, వారికి భయం కలిగించేలా ఉండరాదని చెప్పారు. గౌరవ అతిథిగా పాల్గొన్న ఎలికో సంస్థ ఎండీ డాక్టర్ దాట్ల రమేష్ మాట్లాడుతూ, ప్రస్తుతం ఆటోమేషన్‌కు ప్రాధాన్యం పెరుగుతోందని చెప్పారు. ఎంతో నైపుణ్యం ఉంటేనే కానీ ఉద్యోగాల్లో స్థిరపడటం సాధ్యం కాదన్నారు. దీనికోసం డొమైన్ నాలెడ్జ్ పెంచుకోవాలని విద్యార్థులకు సూచించారు. పారిశ్రామిక అవసరాలకు అనుగుణంగా విద్యా వ్యవస్థలో మార్పులు తీసుకురావాలని, ప్రాక్టికల్స్‌కు ప్రాధాన్యం పెంచాలని సూచించారు. 'వందలో ఒకడిగా ఉంటావో, ఒక్కడివై వందమందికి ఉపాధి కలిగిస్తావో అనేది నీ చేతిలోనే ఉంది' అని విద్యార్థులకు మార్గనిర్దేశం చేశారు. 'నన్నయ' పేరుతో ఏర్పడిన వర్సిటీలో చదువుకునే అవకాశం లభించడం ఎంతో అదృష్టమని, దీనిని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని శ్రీకృష్ణదేవరాయ యూనివర్సిటీ విశ్రాంత ఉపకులపతి మాలకొండయ్య అన్నారు. వర్సిటీ పదేళ్ల ప్రగతిని రిజిస్ట్రార్ డాక్టర్ కేఎస్ రమేష్ వివరించారు.

### ర్యాగింగ్‌కి పాల్పడితే కఠిన చర్యలు

వర్సిటీలో ర్యాగింగ్ ఛాయలు ఎక్కడ కనిపించినా కఠిన చర్యలు తప్పవని స్టూడెంట్ అఫైర్స్ డీన్ డాక్టర్ పి.వెంకటేశ్వరరావు విద్యార్థులను హెచ్చరించారు. ఎన్ఎస్ఎస్ విద్యార్థులకు రిజర్వేషన్ సౌకర్యాన్ని తొలిసారిగా నన్నయ యూనివర్సిటీ కల్పించిందని, దీనిని ఇతర వర్సిటీలు కూడా అనుసరిస్తున్నాయని ఎన్ఎస్ఎస్ కో ఆర్డినేటర్, ప్రిన్సిపాల్ డాక్టర్ పి.సురేష్‌వర్మ తెలిపారు. ఈ సందర్భంగా ప్రముఖ సాహితీవేత్త, నటుడు చేగొండి వీర వెంకట సత్యనారాయణమూర్తిచే 'ఆంధ్ర సంస్కృతీ వైభవం' పేరిట ప్రదర్శించిన పద్యగాన లహరి విశేషంగా అలరించింది. కార్యక్రమంలో అకడమిక్ అఫైర్స్ డీన్ డాక్టర్ ఎస్.టేకి, సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ మట్టారెడ్డి, సీడీసీ డీన్ డాక్టర్ వై.శ్రీనివాసరావు పాల్గొన్నారు.